http://vaasthavanestham.com

# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..

News Portal Designing
Epaper Designing &
Web Hosting
Vn Media
+91 8099779988
vnteluguadaily@gmail.com

సంపుటి: 1 । సంచిక: 1 । ఎడిటర్: సయ్యద్ ఖమర్ । సోమవారం, 18 ఆగస్టు 2026 । పేజీలు: 8 పేజీలు: 8 । వేల: 2 రూ.

Published from Adilabad, Circulated in Hyderabad, Rangareddy, Medchal, Sangareddy, Siddipet, Medak, Nalgonda & Nizamabad

# భారీ కల్తీ నెయ్యి రాకెట్ గుట్టురట్టు : 36 టన్నుల నకిలీ సరుకు సీజ్

## ఒకేసారి 130 కేంద్రాల్లో టాస్క్ ఫోర్స్, ఫుడ్ సేఫ్టీ అధికారుల మెరుపు దాడులు

## పాలు లేకుండానే పామ్ ఆయిల్, రసాయనాలతో తయారు చేస్తున్న ముఠా

## హోటళ్లు, స్వీట్ షాపులు, పూజా సామగ్రి



వాస్తవ నేస్తం,హైదరాబాద్ : రాజధాని నగరంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న భారీ కల్తీ నెయ్యి ముఠా ఆటను హైదరాబాద్ కమిషనర్స్ టాస్క్ ఫోర్స్ , ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు సంయుక్తంగా కట్టడి చేశారు. మంగళవారం హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని 130 ప్రాంగణాల్లో ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, సుమారు 36 టన్నుల కల్తీ నెయ్యి, ప్రమాదకర రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సరుకులో 25.5 టన్నుల కల్తీ నెయ్యి, 8.7 టన్నుల క్రీమ్, 1,200 లీటర్ల పామ్ ఆయిల్, 600 లీటర్ల వనస్పతి (డాల్డా), 30 కేజీల స్టార్చ్‌తో పాటు కృత్రిమ సువాసన ద్రవాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కల్తీ ముఠా అత్యంత ప్రమాదకర రీతిలో నకిలీ నెయ్యిని తయారు చేస్తున్నట్లు దాడుల్లో బట్టబయలైంది. స్కిమ్డ్ మిల్క్ పౌడర్, పామ్ ఆయిల్, డాల్డా, స్టార్చ్, హానికర రసాయనాలను మిశ్రమం చేసి అసలు పాలే వాడకుండా నెయ్యిని సృష్టిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి నాసిరకం ముడి సరుకును తెప్పించి తక్కువ ఖర్చుతో తయారు చేస్తున్నారు. ల్యాబ్ పరీక్షల్లోనూ చిక్కకుండా ఉండేందుకు బీటా-కెరోటిన్, ఎసిటిక్ యాసిడ్ ఈస్టర్ లాంటి రసాయనాలు కలుపుతున్నారు. అనంతరం ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేసి, ఎలాంటి అనుమతులు, బ్యాచ్ నంబర్లు లేకుండా 100% ప్యూర్ నెయ్యి , ఫార్మ్ ఫ్రెష్ నెయ్యి" వంటి ఆకర్షణీయమైన పేర్లతో హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ దుకాణాలు, ఆయుర్వేద షాపులు, పూజా సామగ్రి దుకాణాలకు గుట్టుచప్పుడు కాకుండా సరఫరా చేస్తున్నారు.

**తీవ్ర అనారోగ్య ముప్పు -- పోలీసుల హెచ్చరిక..**

ఈ కల్తీ నెయ్యి వాడకం వల్ల శరీరంలో బాడ్ కొలెస్ట్రాల్ పెరిగి గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదముందని, లివర్, కిడ్నీలు తీవ్రంగా దెబ్బతింటాయని అధికారులు హెచ్చరించారు. కల్తీ ఆహార విక్రేతలపై కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ సీపీ హెచ్చరించారు. మార్కెట్లో గుర్తింపు ఉన్న నాణ్యమైన సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే కొనుగోలు చేయాలని, తక్కువ ధరకు వచ్చే విడి నెయ్యిని నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా కల్తీ జరుగుతున్నట్లు అనుమానం వస్తే డయల్ 112 హెల్ప్‌లైన్ నంబర్ 8712661212 కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే మా ప్రధాన ఎజెండా

## హోరాహోరీగా సాగిన ఇచ్చోడ ప్రెస్ క్లబ్ ఎన్నికలు

## బ్యాలెట్ పద్ధతిలో నూతన కార్యవర్గం ఎంపిక

## అధ్యక్షుడిగా కొత్తూరు లక్ష్మణ్ విజయం




వాస్తవ నేస్తం,ఇచ్చోడ : జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ఎజెండాగా పనిచేస్తామని ఇచ్చోడ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇచ్చోడ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో, హోరాహోరీగా ముగిశాయి. అధ్యక్ష పదవి కోసం కొత్తూరు లక్ష్మణ్, అన్నేల లక్ష్మణ్, మేడపట్ల సాయన్న ముగ్గురూ పోటీ పడగా, సభ్యులు ప్రజాస్వామ్యబద్ధంగా బ్యాలెట్ పద్ధతి ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో అత్యధిక సభ్యుల మద్దతు పొందిన కొత్తూరు లక్ష్మణ్ అధ్యక్షుడిగా ఘన విజయం సాధించారు.

నూతన కార్యవర్గం వివరాలు:

- అధ్యక్షుడు: కొత్తూరు లక్ష్మణ్
- ఉపాధ్యక్షులు: సిరిగిరి శ్రీనివాస్, ఎం.ఎ. జాకీర్
- ప్రధాన కార్యదర్శి: రాథోడ్ అజయ్
- గౌరవ సలహాదారులు: నరాల రమణయ్య, మాధవ్, రవూఫ్ ఖాన్

ఈ సందర్భంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ... మండలంలోని జర్నలిస్టులందరినీ ఏకతాటిపైకి తెచ్చి, వారి హక్కులు మరియు సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు మరియు తోటి పాత్రికేయులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగం పేరుతో రూ.2.16 లక్షలు మోసం

## రాజకీయ పలుకుబడి ఉందని నమ్మించి వసూళ్లు

## నిందితుడిపై మావల పీఎస్‌లో కేసు నమోదు

## బాధితులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలి: డీఎస్పీ

వాస్తవ నేస్తం,ఆదిలాబాద్: ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి ఓ యువకుడి నుంచి రూ.2.16 లక్షలు వసూలు చేసి మోసగించిన వ్యక్తిపై మావల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇన్‌ఛార్జ్ డీఎస్పీ (స్పెషల్ బ్రాంచ్) వెంకటనర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం... ఆదిలాబాద్ పట్టణంలోని మణిపూర్ కాలనీకి చెందిన మెస్రం లక్ష్మణ్‌కు, నార్నూర్ మండలం ముల్కుగూడకు చెందిన చాకటి లింబారావుతో 2023లో బంధువుల ద్వారా పరిచయం ఏర్పడింది. తనకు సీనియర్ రాజకీయ నాయకులతో సంబంధాలున్నాయని, పలుకుబడితో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని లింబారావు బాధితుడిని నమ్మించాడు. ఇందుకు రూ.6.50 లక్షలు ఖర్చవుతుందని, ముందస్తుగా రూ.2.50 లక్షలు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నాడు. దీంతో బాధితుడు విడతల వారీగా రూ.2,16,000 చెల్లించాడు. ఆ తర్వాత ఉద్యోగం రాకపోవడం, నిందితుడు కాలయాపన చేస్తుండటంతో అనుమానం వచ్చిన బాధితుడు తన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరాడు. డబ్బులు తిరిగి ఇవ్వకపోగా బాధితుడిని బెదిరిస్తూ, ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేసి తప్పించుకుని తిరుగుతుండటంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు మావల ఇన్‌స్పెక్టర్ బీడీ ప్రేమ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు లింబారావుపై గతంలోనూ నార్నూర్ పీఎస్ పరిధిలో కేసులు నమోదై అరెస్టయినట్లు పోలీసులు గుర్తించారు. ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని డీఎస్పీ వెంకటనర్సయ్య హెచ్చరించారు. ఎవరైనా ఇలాంటి మోసాలకు పాల్పడితే బాధితులు నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. బాధితుల వివరాలను గోప్యంగా ఉంచి, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ వివాదాస్పద వ్యాఖ్యలు..

# విలేఖరిపై ఆగ్రహం!

వాస్తవ నేస్తం,నిజామాబాద్: రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై స్పందించడం సర్వసాధారణం. అయితే, కొన్ని సందర్భాల్లో మీడియా ప్రతినిధులు అడిగే సూటి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నేతలు ఆగ్రహం వ్యక్తం చేయడం విమర్శలకు తావిస్తోంది. తాజాగా బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఓ మీడియా ప్రతినిధిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైనం స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రజా సమస్యలు లేదా రాజకీయ పరిణామాలపై విలేఖరి అడిగిన ఒక ప్రశ్నకు ఎంపీ అరవింద్ తీవ్రస్థాయిలో స్పందించినట్లు తెలుస్తోంది. ప్రశ్న అడిగిన తీరుపై లేదా అడిగిన అంశంపై అసహనం వ్యక్తం చేస్తూ ఆయన నోరు పారేసుకున్నట్లు సమాచారం. "ఇప్పుడే చెప్పిన కదా బేవకూఫ్" అంటూ విలేఖరిపై ఆయన అహంకార ధోరణితో మండిపడిన వైనం ప్రస్తుతం సోషల్ మీడియాలో, జర్నలిస్ట్ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది.

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు..

ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగం నాలుగో స్థంబంగా విరాజిల్లుతోంది. ప్రజలక్ష్యాల సాధనలో, ప్రజా ప్రతినిధుల పనితీరును బేరీజు వేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనది. ప్రజల తరఫున నిలబడి నిలదీసి ప్రశ్నలు అడగాల్సిన బాధ్యత విలేఖరిపై ఉంటుంది. అలాంటిది సమాధానం చెప్పాల్సిన బాధ్యత గల స్థానంలో ఉన్న ఒక పార్లమెంటు సభ్యుడు, బాధ్యతాయుతమైన పదవిలో ఉండి విలేఖరులపై వ్యక్తిగత దూషణలకు దిగడం, దురుసుగా ప్రవర్తించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

జర్నలిస్ట్ సంఘాల ఆందోళన...

ప్రజాప్రతినిధులు ఎంతటి వారైనా మీడియా పట్ల, విలేఖరుల పట్ల సంయమనం పాటించాలని జర్నలిస్ట్ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విలేఖరులను